## సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 17 / 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : శ్రీ ద్యాప దేవయ్య గారు భారతీయ కిసాన్ సంఘ్ ,రాజన్న పేట .

విషయము : డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లై చేస్తున్న కంపెనీల టారీఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి.

సందర్భము : 1.గౌరవనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేదీ 20-09-2024 బహిరంగ ప్రకటన సందర్భంగా

**సమస్య - సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | సిరిసిల్ల సెస్ లో జరుగుచున్న ఇబ్బందుల గురించి సెస్ ఉద్యోగులు గ్రామ మండల స్థాయిలో స్థిరమై వేలకు పని చేయకపోవడం వలన రైతులకు ఇబ్బందుల గురించి కరెంటు పోయిన సరైన టైమ్ కు ఇవ్వడం లేదు. | సెస్ ఉద్యోగులు ప్రతి గ్రామం లో సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు అవుతున్నారు. ఎవరైనా నిర్దిష్ట ఉద్యోగి పనిచెయ్యకపోతే తగు ఆధారాలతో సెస్ పరిపాలన సంచాలకులకు ఫిర్యాదు ఇచ్చినచో అట్టి ఉద్యోగులపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. |
| 2 | సెస్ పరిధిలో అన్ని గ్రామంలో లూజ్ లైన్లు ఉన్న తమరు ఇంతకుముందు చెప్పినప్పటికీ కూడా సరి చేయడం లేదు. | సెస్ పరిధిలో 2015-16 నుండి 2024-25 జులై నాటికి 13,364 మిడిల్ పోల్స్ వేసి లూస్ లైన్ లను సరిచేయడం జరిగింది. |
| 3 | సెస్ ను NPDCL లో కలపవలసిందిగా విజ్ఞప్తి ఇది చాలా నష్టాలలో ఉన్నది దీని వలన వినియోగదారులకు చాలా ఇబ్బందిగా ఉన్నది మరియు సిబిఐ ఎంక్వయిరీ చేయించగలరని మనవి. | సెస్ సంస్థ 1969 లో స్థాపించబడిన భారత దేశం లో మొట్ట మొదటి గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ గత 54 సంవత్సరాలుగా సెస్ తన వినియోగదారులకు ఉత్తమ సేవలను అందిస్తుంది. |
| 4 | నాణ్యమైన విద్య లేకుండా ఎలాంటి ఎగ్జామ్ రాయకుండా ఉద్యోగం తీసుకోవడం మరియు 25-30 సంవత్సరాల నుండి ఒకే చోటలో ఉంటున్నారు అందుకని వారు చెప్పినదే వేదము ప్రభుత్వ సిద్ధాంతపరము గా వారి చదువులు తగినట్టుగా ఉద్యోగం ఉండాలి పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరని మనవి చేయుచున్నను. | సెస్ ఉద్యోగుల నియామకం ప్రత్యక్ష పద్ధతి మరియు కారుణ్య నియామక పద్ధతిలో జరుగును. సెస్ ఉద్యోగ సర్వీస్ నియమనిబంధనల ప్రకారం మాత్రమే నియమకాలు చేపట్టడం జరిగింది. |

ఎల్. శ్రీనివాస్‌రెడ్డి 19/10/24

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల